## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9666556646

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం, డిసెంబర్ 18, 2025 




# ఖర్చుపై అభ్యర్థుల్లో టెన్షన్

**ఒక్కొక్కరు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు..**
**మేజర్ గ్రామ పంచాయతీల్లో అంతకంటే ఎక్కువే**
**మద్యం, డబ్బులు పంపిణీ.. వలస ఓటర్లకు ఛార్జీలు కూడా**

**కామారెడ్డి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి):** స్థానిక సంస్థల్లో కీలకమైన పంచాయతీ సమరం ముగిసింది. . ప్రతిష్టకు పోయి అభ్యర్థులు అప్పు లు చేసి మరీ లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఎన్నికలయ్యాక ఆ డబ్బులు తిరిగి ఎలా చెల్లించాలన్న టెన్షన్ వారిలో నెలకొంది. ఎన్ని కలు ముగియడంతో గ్రామాలు నిర్మానుష్యంగా మారాయి. పట్ట ణాలు, హైదరాబాద్ నుంచి ఓటే యడానికి చాలామంది గ్రామా లకు చేరుకోవడంతో పల్లెలు ఎన్నికల జాతరను తలపించాయి.

**భారీ పోలీస్ బందోబస్తు**

ఎన్నికల కేంద్రాల వద్ద పోలీసశాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. మొదటి, రెండు విడతల్లో జిల్లాలో ఎక్కడా ఎలాంటి ఘటనలు, గొడవలు లేకు ండా ప్రశాంతంగా నిర్వహి ంచ డంలో పోలీసశాఖ సక్సెస్ అయ్యింది.

**చివరి రోజు విచ్చలవిడిగా పంపకాలు**

గ్రామాల్లో చివరి ప్రయత్నంగా అభ్యర్థులు ఓటర్లకు పెద్ద ఎత్తున మర్యాదలు చేశారు. రాత్రి ఇంటింటికి

- మిగతా 2లో..

# వామ్మో పెద్దపులి



**రామారెడ్డి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)**



మాచారెడ్డి అటవీ క్షేత్ర పరిధిలోని మాచారెడ్డి తో పాటు, రామారెడ్డి, దోమకొండ, బిబిపేట్, పాల్వంచ మండలాల ,గ్రామాల ప్రజలలు అప్రమత్తంగా ఉండాలని, పెద్దపులి సంచరించడం నిర్ధారణ జరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మీ యొక్క గ్రామాల అటవీ ప్రాంతాలు మరియు వ్యవసాయ క్షేత్రాలలో పెద్దపులి సంచరిస్తున్నట్లు నిర్ధారణ అయినందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, సాయంత్రం అటవీలోకివెళ్లకూడదని,

- మిగతా 2లో..



# పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తును పరిశీలించిన సిపి



2 లో

# ఎన్నికల విధుల్లో క్రమశిక్షణతో సేవలు

## -ఎన్సీసీ విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఎం రాజేష్



4 లో

# వామ్మో పెద్ద పులి

ఐదు గంటల నుండి ఉదయం 7 గంటల వరకు వ్యవసాయ భూముల్లో తిరగకూడదని, పశువులను రాత్రిపూట వ్యవసాయ క్షేత్రాలలో ఉంచరాదని పగలు ఒంటరిగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళకూడదు అని తెలియజేయడమైనది. మీకు ఎక్కడైనా పులి గాని దాని ఆనవాళ్లు, గాని కనిపించిన లేదా మీ యొక్క పశువులపై పులి దాడి చేసినట్లు గుర్తించిన వెంటనే సంబంధిత అటవీ శాఖ అధికారులకు లేదా పోలీసు వారికి తెలియజేసి తగిన నష్టపరిహారం పొందవలసిందిగా కోరారు. పులికి నష్టం కలిగించే విధంగా మీ యొక్క వ్యవసాయ క్షేత్రాలలో కరెంటు వైర్లు గాని, ఉచ్చులు గాని, పెట్టిన లేదా ఎలాంటి విష ప్రయోగం చేసిన అటవీ చట్టం ప్రకారం శిక్ష అర్హులు అవుతారని, అన్నారు. పులి కనిపించిన ఎడల లేదా సమాచారం తెలిసిన ఈ యొక్క క్రింది నెంబర్లకు 8555830266, 9490411547, 7981949524,తెలుపవలసిందిగా ఫారెస్ట్ అధికారులు తెలిపారు

# పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తును పరిశీలించిన సిపి





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 17 (ప్రజా జ్యోతి)**
ఆర్మూర్ డివిజన్ పరిధిలో నందిపేట్ , బాల్కొండ, మోర్తాడ్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని పోలింగ్ కేంద్రాలను మూడవ విడుత ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లు , పోలింగ్ సరళిని పరిశీలించిన పోలీస్ కమీషనర్ పి సాయి చైతన్య. మూడవ విడత ఎన్నికలలో భాగంగా నందిపేట్ , బాల్కొండ, మోర్తాడ్, ఆర్మూర్ ( గోవింద్ పేట్ ) మండలం కేంద్రంలలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్ర%శీ%లను సందర్శించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు , భద్రతా చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో






స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని , సిబ్బంది అధికారులు అప్రాతంగా ఉండాలని సూచించడం జరిగింది. ప్రజలు శాంతి యూత వాతావరణం లో తమ ఓటు హక్కు ను సధ్వినియోగం పర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు డి. సి. పి (ఎ. ఆర్) శ్రీ రామచంద్రరావు, ఆర్మూర్ ఏసిపి శ్రీ జె. వెంకటేశ్వర్ రెడ్డి , సీఐ శ్రీ శ్రీధర్ రెడ్డి, శ్రీ విజయ్ బాబు , ఎస్. ఐ లు శ్రీ రాము , శ్రీ వెంకట్రావు , శ్రీ వినయ్ శ్రీ శైలేందర్ , శ్రీ ఐ. కె. రెడ్డి ఆర్వో అధికారులు చంద్రమోహన్ , పందరి , సంతోష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఖర్చుపై అభ్యర్థుల్లో టెన్షన్

మద్యం, నగదు పంపిణీ చేశారు. పంపిణీ విషయంలో ఇరుపార్టీలు, పోటీ చేసే అభ్యర్థుల మధ్య రాజీ ధోరణి కనిపించింది. ఎవరు ఏం పంపిణీ చేసినా అభ్యంతరాలు, గొడవలకు దిగడం లేదు. వాళ్లు పంపిణీ చేస్తే మనమూ పంపిణీ చేద్దామన్న వైఖరి కనిపించింది. అడ్డుకుంటే అది మనకే నష్టమని నాయకులు, అభ్యర్థులు భావిస్తున్నారు. ప్రధానంగా వలస ఓటర్లపై నాయకులు దృష్టి పెట్టారు. వారికి ఫోన్‌లో టచ్‌లో ఉంటూ, మర్యాదలకు లోటు కాకుండా చూసుకుంటున్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఘనంగా సన్మానం






**ఇందల్వాయి, డిసెంబర్ 17,( ప్రజా జ్యోతి న్యూస్ ):**
మండల కేంద్రంలోని ఇందల్వాయి, చంద్రయాన్ పల్లి, గౌరారం, ఆన్సన్ పల్లి గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులను ఇందల్వాయి ముదిరాజ్ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులు రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని రానున్న రోజుల్లో రాజకీయంగా ముదిరాజులు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు మొచ్చే గోపాల్, బుట్టి మాణిక్యం, లోకాని గంగాధర్, గంగారాం, వాచర్ మల్లయ్య, గంగాధర్, గంగా సాయిలు, సాయందర్, సాయిలు, గోపి, రవి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ను సన్మానించిన మాజీ సర్పంచ్



**రెంజల్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ జ్యోతి కార్తీక్ యాదవ్ ను బాగేపల్లి మాజీ సర్పంచ్ లింగం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని బోర్గం సర్పంచ్ జ్యోతి కార్తీక్ యాదవ్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో బాగేపల్లి సర్పంచ్ నరేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గోవింద్ పేట్ సర్పంచ్‌గా అప్పల గణేష్



**ఆర్మూర్ డిసెంబర్17(ప్రజాజ్యోతి)**
ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి అప్పల గణేష్, 1100వందల ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు.గ్రామ నికి సేవా చేసే అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు.గ్రామభివృద్ధిలో గ్రామాన్ని ఆదర్శంగా ఉంచడానికి గ్రామ ప్రజలా సహకారం తో ముందు కు తీసుకెళ్తా నని అత్యధిక మెజార్టీ ఇచ్చి గెల్పించిన గ్రామ ప్రజలందరకి నాయొక్క కృతజ్ఞతలు తెలియ చేస్తున్న అని అయన అన్నారు. గ్రామ ప్రజలందరికి ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరిస్తా నని గ్రామంలోని సమస్యలు ప్రజల సహకారంతో తీరుస్తా గ్రామ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తా అని తెలిపారు.


# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలన.

**బోధన్ డిసెంబర్ 17(ప్రజాజ్యోతి)**
తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) ఆధ్వర్యంలో బుధవారం బోధన్ మండలంలోని సంగం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టీజీవీపీ బోధన్ డివిజన్ కార్యదర్శి మాదరోళ్ల నిఖిల్ మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం అందించాల్సిన అవసరం ఉందన్నారు. భోజన నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని, విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో టీజీవీపీ నాయకులు శివరాజ్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఓట్ల లెక్కింపులో అన్యాయం





**-రీకౌంటింగ్‌కు అభ్యర్థించినా పట్టించుకోలేదు**
**-కౌంటింగ్‌లో అన్యాయంపై విచారణ జరిపి న్యాయం చేయాలి**
**-ఆర్డీవో కార్యాలయంలో,ఎంపీడీవోకు బాధితుడి ఫిర్యాదు**

-నాగిరెడ్డిపేట్,డిసెంబర్17(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలో జరిగిన రెండవ విడత పంచాయతీ ఎన్నికల భాగంగా తాండూర్ గ్రామంలోని ఓట్ల లెక్కింపులో తనకు అన్యాయం జరిగిందని గ్రామ సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి సిద్దిరాములు ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో,నాగిరెడ్డిపేట్ ఎంపీడీఓ కు బుధవారం పిర్యాదు చేసారు.ఆదివారం గ్రామంలో జరిగిన ఓట్ల లెక్కింపులో తనకు 509 ఓట్లు వచ్చాయని,ప్రత్యర్థి భూమా యాదాగౌడ్ కు 507 ఓట్లు వచ్చాయని రెండు ఓట్లు తేడాతో విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించారు. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏజెంట్ల సమక్షంలో అందరి ఆమోదంతో రెండు ఓట్లతో విజయం సాధించగా,ప్రత్యర్థి యాదాగౌడ్ ఓట్లను తిరిగి లెక్కించాలని కోరగా అధికారులు తిరిగి లెక్కించకుండా,నాకు వేసిన ప్రతి ఓటును పరిశీలించారని,ఇక్కడ తన బ్యాలెట్ పేపర్ లో అవకతవతలు జరిగాయని ఓట్లు లెక్కించకుండా నిబంధనలకు విరుద్దంగా నాకు వచ్చిన ప్రతి ఓట్లను పరిశీలించారని,తాను ప్రత్యర్థికి వచ్చిన ఓట్లను లెక్కించాలని కోరిన అధికారులు పట్టించుకోకుండా అర్ధరాత్రి 12 గంటలకు ఒక్క ఓటుతోయాదాగౌడ్ ను గెలిచినట్టుగా ప్రకటించారని సిద్దిరాములు వాపోయారు.ఓట్ల లెక్కింపుపై విచారణ జరుపాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహా రెడ్డి,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ లను కోరారు.

## విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక
### సర్వపూర్‌లో నిర్వహణ




**గాంధారి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని సర్వపూర్ గ్రామంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను ఈ నెల 19వ తేదీ (శుక్రవారం) నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.సర్వపూర్ 33/11 కే.వి. విద్యుత్ ఉపకేంద్రంలో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ వేదిక కొనసాగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి గాంధారి, సర్వపూర్, లింగంపేట్, శెట్పల్లి, సంగారెడ్డి సెక్షన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు హాజరై తమకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని తెలిపారు.ఈ విషయాన్ని ఎల్లారెడ్డి డీఈ వై. విజయసారధి మరియు ఏడీఈ చికోటి మల్లేష్ సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

## నాడు ఆర్మీ జవాన్ నేడు ఉపసర్పంచ్ కు సన్మానం



**రామారెడ్డి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)**
గత 15 సంవత్సరాలుగాదేశ సేవలో విధులు నిర్వహించి ఇండియన్ ఆర్మీ జవాన్ రిటైర్మెంట్ అనంతరం తన స్వగ్రామం తన వంతు గ్రామంలో సేవలు చేయాలని మంచి సంకల్పంతో ముందుకు వెళుతున్నటువంటి గంగ్ర అంజయ్యకు పోసానిపేట్ ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న తర్వాత గరుడ సేన యూత్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు గాజుల రాజశేఖర్,ఉపాధ్యక్షులు చిందం అనిల్ ,గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలి

**జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి నాగరాణి**

**ఎల్లారెడ్డి, డిసెంబర్-17(ప్రజా జ్యోతి)**
ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన పెంచుకుని, చట్టాలను గౌరవించాలని జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి నాగరాణి సూచించారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. పలు చట్టాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ.. విద్యార్థులు నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి చట్టాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. బాలబాలికలపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠినమైన శిక్ష తప్పదని వేధింపుల విషయంలో సుప్రీంకోర్టు నుంచి జిల్లాస్థాయి వరకు కఠినమైన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. మీరు ఏదైన సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్నప్పుడు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.విద్యార్థులు సోషల్ మీడియా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి సుష్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేసుకోవచ్చు





**-మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్**

-నాగిరెడ్డిపేట్,డిసెంబర్17(ప్రజాజ్యోతి):
యూరియా కోసం రైతుల ఏటా ఎదుర్కొంటున్న బారుల బాధలు తీర్చేందుకు ప్రభుత్వం కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఇంటి నుంచే బుక్ చేసుకునే వెసలుబాటు తీసుకొచ్చింది. ఇక నుంచి యూరియా అవసరం ఉన్న రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మాల్తుమ్మెద సొసైటీ లో రైతులకు మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు.ఈ నెల 20 నుంచి ఎరువుల మొబైల్ యాప్‌ను ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అమలు చేస్తుందని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియా బుకింగ్ కోసం రైతులు తమ పరిధిలోని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి సేవలను కూడా వినియోగించుకోవచ్చని సూచించారు.

**ఎలా బుక్ చేసుకోవాలంటే...**

మొబైల్‌లో ఎరువుల యాప్‌ను తెరవగానే రైతులు/పౌరులు, వ్యవసాయ శాఖ, డీలర్ల కోసం వేర్వేరు లాగిన్లు కనిపిస్తాయి. సిటిజన్ లాగిన్‌లో మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయగానే ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేయగానే రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని బస్తాల యూరియా అందుబాటులో ఉందో కనిపిస్తుంది.

రైతులు తమ జిల్లాను ఎంపిక చేయగానే ఆ జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య కనిపిస్తుంది. ఆ తర్వాత సీజన్ (రబీ, ఖరీఫ్), భూమి పాస్‌బుక్ నెంబర్, ఎన్నిఎకరాల్లో పంట వేస్తున్నారు.. ఏయే పంట వేస్తున్నారనే వివరాలను ఎంటర్ చేయాలి.

సాగు చేసే భూమి పరిమాణం ఆధారంగా వారికి అవసరమయ్యే యూరియా బ్యాగుల సంఖ్య యాప్‌లో కనిపిస్తుంది.

యూరియాను బుక్ చేసిన తర్వాత బుకింగ్ ఐడీ జనరేట్ అవుతుంది. 15 రోజుల వ్యవధితో 4 దశల్లో అందజేసేలా వివరాలు కనిపిస్తాయి.

పాస్‌బుక్ లేని రైతులు పట్టా పాస్‌బుక్ ఆప్షన్‌లో ఆధార్ నంబర్ ఎంటర్ చేసి, ఓటీపీ కన్ఫర్మేషన్ ఇచ్చినతర్వాత వివరాలు నింపాలి. ఈ విధానంలో కౌలు రైతులూ యూరియా తీసుకోవచ్చు.

కేటాయించిన సమయంలో రైతు డీలర్ వద్దకు వెళ్లి తన బుకింగ్ ఐడీని చూపించి, డబ్బు చెల్లిస్తే యూరియా ఇస్తారు.

## మెల్లకుంట తండా సర్పంచ్‌కు సన్మానం

-నాగిరెడ్డిపేట్,డిసెంబర్17(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని మెల్లకుంట తండా గ్రామ పంచాయతీకి ఎన్నికైన సర్పంచ్ బాల్యానాయక్ ను,బుధవారం నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీ ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషితో మెల్లకుంట తండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులతో పాటు గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధుల్లో క్రమశిక్షణతో సేవలు





**-ఎన్సిసి విద్యార్థులతో మాట్లాడిన జిల్లా ఎస్పీ**
**- గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలీస్ శాఖకు సహకరించిన ఎన్సిసి విద్యార్థులు - జిల్లా ఎస్పీ అభినందనలు**

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 17. (ప్రజాజ్యోతి)**
గ్రామపంచాయతీ ఎన్నికల నిమిత్తం విధులకు హాజరైన ఎన్సిసి విద్యార్థులు క్యూలైన్‌ను సక్రమంగా నిర్వహిస్తూ పోలీసు శాఖకు సహాయ సహకారాలు అందించినందుకు జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర అభినందించారు. ఎన్నికల విధుల్లో వారు ప్రదర్శించిన క్రమశిక్షణ, బాధ్యతాభావం ప్రశంసనీయమని తెలిపారు. యూనిఫామ్ ధరించడం గౌరవంతో పాటు గొప్ప బాధ్యతను సూచిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్సిసి విద్యార్థులతో మాట్లాడుతూ ఎన్నికల డ్యూటీ అనుభవం గురించి అడగగా, వారు “చాలా బాధ్యతతో విధులు నిర్వహించాము సార్. ఈ ఎన్నికల డ్యూటీ మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. భవిష్యత్తుకు ఉపయోగపడే గొప్ప అనుభవం లభించింది. ధన్యవాదాలు సార్” అని తెలిపారు. అలాగే, వృద్ధులు మరియు దివ్యాంగులను పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లి తిరిగి తీసుకురావడంలో ఎన్సిసి విద్యార్థులు అందించిన సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# రెంజల్ జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలి

**రెంజల్, డిసెంబర్ 17 ( ప్రజాజ్యోతి):**
రెంజల్ మండల జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎస్సి, ఎస్టీ లకు రిజర్వేషన్లు కేటాయించాలని ఎస్సి, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కో కన్వీనర్ నీరడి రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రెంజల్ ఎంపీడీఓ కమలాకర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నీరడి రవి మాట్లాడుతూనిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం పరిధిలోని రెంజల్ మండలం ఏర్పడి నేటికీ సుమారు 40 ఏళ్ళు కావస్తున్న నాటి నుండి నేటి వరకు MPP, ZPTC స్థానాలను STలకు గానీ, SC లకు గానీ గానీ రిజర్వు చేయకపోవడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్సి బహుజన నేతలు నీరడి రవి తెలిపారు. జనాభా ప్రకారం చూసుకున్న రెంజల్ మండలం లో SC లు, ST లు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ SC, ST లకు అవకాశం కల్పించకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత రిజర్వేషన్స్ రొటేషన్ ప్రకారం కల్పిస్తున్నాప్పటికీ రెంజల్ స్థానాన్ని జనరల్ కేటాయించడం పట్ల వారు అసంతృప్తి వ్యక్త పరిచారు. లోపం ఎక్కడ జరిగిందో సమీక్షించుకుని రెంజల్ జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాన్ని SC, ST లకు కేటాయించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. లేనిపక్షంలో దళిత, బహుజన, గిరిజన సంఘాల



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చెప్పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కాందరే రాములు, రాము, సందీప్ తదితరులు ఉన్నారు.

# రిటర్నింగ్ అధికారి పై తగు చర్యలు తీసుకోవాలి





ఇందల్వాయి, డిసెంబర్ 17,( ప్రజా జ్యోతి న్యూస్ ):
ఇందల్వాయి మండల రెండో విడత స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలో ఈనెల 14న నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులు పూర్తి భిన్నంగా ఫలితాలను వెల్లడించినట్లు దీనికి కారణం ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను సర్పంచ్ అభ్యర్థుల ముందు సీల్ ఓపెన్ చేయకుండా కౌంటింగ్ సమయంలో మాకు బ్యాలెట్ లను నామమాత్రంగా మొదటి 50 బ్యాలెట్ లను పూర్తిగా చూయించి మిగతా బ్యాలెట్ లను మా కౌంటింగ్ ఏజెంట్లకు చూపించకుండా అభ్యర్థులకు సంబంధించిన డబ్బాలో వేశారు. ఈ సందర్భంగా ఊహించని రీతిలో ఫలితాలు వెలువడ్డాయని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి రీకౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని వారు కోరారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి నిబంధనలకు విరుద్ధంగా ఆ అభ్యర్థనలను త్రోసి పుచ్చి సరైన సమాధానం ఇవ్వకుండా ఎన్నికల ఫలితాలను వెల్లడించినట్లు అభ్యర్థులు పేర్కొన్నారు. రిటర్నింగ్ అధికారి ప్రవర్తించిన విధానం నిబంధనలకు విరుద్ధంగా ఉందన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను రిటర్నింగ్ అధికారి ఉల్లంఘించినట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారి వెల్లడించిన ఫలితాలను నిలిపివేసి రీకౌంటింగ్ చేసి మాకు న్యాయం చేయగలరని ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అభ్యర్థులు కోరారు.



## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం



**రామారెడ్డి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉపసర్పంచ్ కీ గంగపుత్ర యావజన సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమంనూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్,కీ ఉపసర్పంచ్ హన్మండ్ల నవీన్, కి 3వ వార్డు పిప్పరి లింబాద్రి,కీ యువజన సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు పాల్గోనడం జరిగింది.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సన్మానం

**రామారెడ్డి,ఈసన్నపల్లి గ్రామాల సర్పంచులకు**





**రామారెడ్డి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని మొదటి విడతలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఘనంగా గెలుపొందిన రామారెడ్డి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, కు అదేవిధంగా ఈసనపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన డోకి లచ్చయ్య, తుమ్మల రమేష్ లకు సంబంధించి ఇరువు గ్రామాల ఆటో డ్రైవర్ లు రామారెడ్డి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది.

## పుట్టినరోజు సందర్భంగా ఒకరోజు అన్నదానం

**మాచారెడ్డి డిసెంబర్ 17. (ప్రజా జ్యోతి)**
మాచారెడ్డి మండలం గజ్య నాయక్ తండా గ్రామానికి చెందిన అరిగే హన్మండ్లు తన రెండవ కుమారుడు అజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మద్దికుంట బుగ్గ రామలింగేశ్వర దేవస్థానానికి తన వంతు భక్తులకు ఒక్కరోజు అన్నదానం మరియు గోవులకు ఆహారంగా 21 గడ్డి చుట్టలను అందించారు.

